## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జనవరి 22: సైఫాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, ట్రీ కటింగ్ కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణగూడ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, నారాయణగూడ సబ్ స్టేషన్ పరిధిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీ, సుధాహోటల్, బాపూజీనగర్, వివేక్‌నగర్ మోర్ సూపర్ మార్కెట్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, పార్థివాడ, ఎంసీహెచ్ మార్కెట్, త్యాగరాయగానభ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. హుస్సేన్‌సాగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. ఆదర్శనగర్, బిర్లా మందిర్, ఆదార్శ్ కేఫ్ ప్రాంతాల్లో నిలిపివేస్తారు. జెడ్‌పీ ఆఫీస్ సబ్‌స్టేషన్ పరిధిలోని రేణుక ఎన్‌క్లేవ్, రవీందర్‌నగర్, శ్రీధర్ ఫంక్షన్‌హాల్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిలిపివేస్తారు. హైదర్‌గూడ సబ్‌స్టేషన్ పరిధిలోని హైదర్‌గూడ రోడ్డు, బహార్ కేఫ్, కింగ్‌కోటి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫారను నిలిపివేస్తారు.

## ప్రజా వ్యతిరేక పాలన


ముఠా జయసింహ

చిక్కడపల్లి, జనవరి 22: ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన అవలంభిస్తుందని బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. బుధవారం గాంధీనగర్ డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఏ వర్గానికి న్యాయం చేయాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పటికీ 400 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పక్షాన నిలబడి ప్రశ్నిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు నాయకులపై కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు చెక్

### రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, ఆర్టీఓ ఎర్ర స్వామి



ర్యాలీ ప్రారంభిస్తున్న జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర

బొల్లారం, జనవరి 22: ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడంతోనే సులభంగా ప్రమాదాలు నివారించవచ్చని రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం తిరుమలగిరి రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీఓ ఎర్రస్వామి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ (ఐఏఎస్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై వాహనదారులకు పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు. మద్యం సేవించి, సీటు బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపకూడదని తెలిపారు.

అనంతరం ఆర్టీఓ స్వామి మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కమిషనర్ ఆదేశాల మేరకు కార్ఖాన, తిరుమలగిరి ప్రాంతంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాలల్లో, ప్రధాన కూడళ్లలో అవగాహన నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జేటీసీ రమేశ్, మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్, ఐటీ విజిలెన్స్ మధుసూదన్, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు జయ చందర్, నేహ, అవినాష్, లావణ్య, రోడ్ సేఫ్టీ సారథి, సిబ్బంది పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

బన్సీలాల్‌పేట్: ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా నియమాలను ప్రతి విద్యార్థి పాటించాలని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర అన్నారు. బుధవారం కళాశాల ఎస్పీఎం విభాగం ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించకపోవడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించాలంటే ప్రజల భద్రత కోసం రూపొందించిన నియమాలను వైద్య విద్యార్థులు తప్పకుండా పాటించాలని ఆమె అన్నారు. ఈ ర్యాలీలో ఎస్పీఎం విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ కోటేశ్వరమ్మ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వేణు, సహాయ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రఫుల్, డాక్టర్ రజిత, లెక్చరర్ నాగరాజ్, స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, ఎంపీహెచ్ఓ వేణుగోపాల్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్‌కు గణతంత్ర ఆహ్వానం


టీఎన్ శ్రీనివాస్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు

కంటోన్మెంట్, జనవరి 22: ఢిల్లీ ఎర్రకోట వేదికగా జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు నగరంలోని బోయిన్‌పల్లి కూరగాయాల మార్కెట్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు టీఎన్ శ్రీనివాస్ దంపతులకు కేంద్రం నుంచి ఆహ్వానం లభించింది. ఈ మేరకు ప్రసారభారతి నుంచి వచ్చిన ఆహ్వాన లేఖను అందుకున్నారు. టీఎన్ శ్రీనివాస్ బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో రెండేళ్ల పాటు చైర్మన్‌గా వ్యవహారించారు. ఆ సమయంలో మార్కెట్‌లో కురగాయాల వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తిని చేశారు. ప్రతి రోజు 10 టన్నుల వ్యర్థాల నుంచి 500 యూనిట్ల విద్యుత్, 30 కేజీల బయోఫ్యూయల్‌ను ఉత్పత్తి చేశారు. ఉత్పత్తి చేసిన విద్యుత్‌తో మార్కెట్‌లోని వీధి దీపాలు వెలిగించగానికి ఉపయోగిస్తున్నారు. 2021లో మన్ కీ బాత్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బోయిన్‌పల్లి మార్కెట్ పాలకమండలి పనితీరు పట్ల ప్రశంసలు కురిపించారు.

## పీహెచ్‌డీ కేటగిరి-2 నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలి


ఓయూ వీసీకి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

సికింద్రాబాద్, జనవరి 22: ఓయూ పీహెచ్‌డీ కేటగిరి–2 నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలని బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో వీసీ ప్రొఫెసర్ కుమార్‌కు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో మార్పులు చేసి నూతన నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో స్టేట్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాలసీని పాటించాలని అన్నారు. విశ్రాంత ప్రొఫెసర్స్, 57 ఏండ్లు నిండి సర్వీస్‌లో ఉన్న ప్రొఫెసర్‌కు కూడా గైడ్‌షిప్ ఇవ్వాలని కోరారు. రీసెర్చ్ సెంటర్స్‌కు గైడ్‌షిప్ అవకాశం కల్పిండంతో పాటు అకడమిక్ ఎక్సలెన్స్ పేరుతో ఇచ్చిన 30 మార్కుల జాబితాలో రీసెర్చ్ పేపర్స్ ప్రజెంటేషన్, సెమినార్, పబ్లికేషన్స్‌కు వెయిటేజ్ ఇవ్వాలి ఎంట్రెన్స్ క్వాలిఫై అయిన అందర్నీ ఇంటర్వ్యూకి పిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంట్రెన్స్ క్వాలిఫై అర్హతను ఓసీలకు 40శాతం, బీసీ లకు35శాతం ఎస్సీ, ఎస్టీలకు శాతం తగ్గించాలన్నారు. దీంతోపాటు ఎంట్రన్స్‌ను 100 మార్కులకు నిర్వహించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శులు జంగయ్య, చటారి దశరథ్, నాగేంద్రరావు, శ్రీకాంత్, అవినాష్, సందీప్, సాయి, రాఘవ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి


డీసీ సుభాష్‌రావుతో కలిసి సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, జనవరి 22: సీతాఫల్‌మండి డివిజన్‌లో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆ డివిజన్ కార్పొరేటర్ హేమ జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డీసీ సుభాష్‌రావును కోరారు. నామాలగుండులోని వార్డు కార్యాలయంలో డీసీతో ఆమె సమావేశం అయ్యారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల గురించి చర్చించారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అర్హులకు రేషన్ కార్డులు అందేలా సర్వే చేయాలని అధికారులకు సూచించారు. దళారులకు డబ్బులివ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యాలయ ఇన్‌చార్జి సంధ్యారాణి, ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి


మహిళలకు చీరలు పంపిణీ చేసిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ

కవాడిగూడ, జనవరి 22: సేవాభావాన్ని అలవాటు చేసుకొని పేదవారికి తోచిన సహాయం అందించాలని బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ముషీరాబాద్ బ్రహ్మంగారి ఆలయ వీధిలో బీఆర్‌ఎస్ నాయకుడు కృపావరం ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ ఫీస్ట్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్నవారిపట్ల నిర్లక్ష్యం వహించకుండా వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలిండియా ప్రేయర్ పవర్ చర్చస్ డైరెక్టర్ శ్యామ్‌అబ్రహం, పాస్టర్ ప్రవీణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, దీన్‌దయాల్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌లు అందజేత

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 22: జేఎన్‌టీయూహెచ్‌లో విద్యా సంవత్సరంలో ప్రతిభను చాటిన విద్యార్థులకు టీఎమ్‌టీ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. బుధవారం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ వి.బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, టీఎమ్‌టీ ప్రతినిధి రాజీవ్ సింగ్ బిష్ట్ చేతుల మీదుగా 16 మంది సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా సూచించారు. జీవితంలో వచ్చే సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, విభాగాధిపతి డిన్‌కుమార్‌లు ఉన్నారు.

## టీజీపీసీబీలో క్యాలెండర్ ఆవిష్కరణ



అమీర్‌పేట్, జనవరి 22: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను సంస్థ సభ్య కార్యదర్శి జి.రవి ఆవిష్కరిచారు. బుధవారం సనత్‌నగర్‌లోని సంస్థ కేంద్ర కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణలో టీజీపీసీబీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీవత్స, ప్రధాన కార్యదర్శి కృపానంద్, సంస్థ సీఈఈ బి.రఘు, జేసీఈ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సత్యనారాయణరావు, హనుమంతరెడ్డి, వినయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

కవాడిగూడ, జనవరి 22: బీమా రంగంలో దేశంలోనే అతిపెద్ద సంస్థ ఎల్ఐసీలో క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగుల నియామకాలు తక్షణమే చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం కవాడిగూడలోని సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.గుణశేఖర్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా సంస్థలో నియామకాలు లేవని పేర్కొన్నారు. ఎంతో మంది ఉద్యోగులు రిటైర్మెంట్ అవుతున్నా నియామకాలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. నిరసనలో ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి డీఎస్ రఘు, కార్యదర్శులు హెచ్‌ఎస్ చంద్రశేఖర్, ఎన్సీ అనురాధ, కార్యవర్గ సభ్యులు వివేక్‌కౌశిక్, నవీన్‌బాబు, హిమబిందు, ప్రవీణ, జావేద్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు


గంజాయి విక్రయదారులను పట్టుకున్న ముషీరాబాద్ ఎక్సైజ్ సీఐ రామకృష్ణ

కవాడిగూడ, జనవరి 22: ముషీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు బుధవారం దాడులు న్విరహించారు. ముషీరాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ వివరాల ప్రకారం జార్ఖండ్‌కు చెందిన గుడ్డుకుమార్, సంతుకుమార్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి వారిని పట్టుకున్నారు. వారి దగ్గర నుంచి 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తీసుకువచ్చిన ఆటోతోపాటు సెల్ ఫోన్లు సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## 25న మేడ్చల్ పురుషుల కబడ్డీ జట్టు సెలక్షన్స్

దుండిగల్, జనవరి 22: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమిలో ఈనెల 25న జిల్లా పురుషుల కబడ్డీ జట్టు సెలక్షన్స్ నిర్వహించనున్నామని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ చంద్రహాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తప్పనిసరిగా జిల్లాకు చెందినవారై ఉండాలని, 85కేజీలు, అంతకన్నా తక్కువ బరువు ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు. సెలక్షన్స్‌లో పాల్గొనదలిచిన ఔత్సాహికులు తమ ఆధార్‌కార్డు ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. సెలక్షన్స్‌లోఎంపికైన జట్టు సభ్యులు అదిలాబాల్‌లో ఫిబ్రవరి 4 నుంచి 7ల మధ్య నిర్వహించే 70వ సీనియర్ పురుషుల అం తర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్‌షిప్ పో టీల్లో పాల్గొంటారన్నారు. శనివారం మధ్యాహ్నం 2 నుంచి సెలక్షన్స్ మొదలవుతాయన్నారు. ఎంపిక ప్రక్రియ మొత్తం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్ సమక్షంలో జరుగుతుందని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం ఫోన్: 73967 49998లో సంప్రదించాలని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సామగ్రి అందజేత

మియాపూర్, జనవరి 22: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతను అందించడం అభినందనీయమని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు అన్నారు. దాతల తోడ్పాటును సద్వినియోగం చేసుకొని విద్యలో మరింతగా రాణించాలన్నారు. డివిజన్ పరిధిలోని జడ్పీ పాఠశాలలో ఐడీబీఐ బ్యాంకు సౌజన్యంతో కంప్యూటర్ టేబుళ్లు, చైర్లు, ఆంప్లిఫయర్, స్పీకర్ సెట్, బీరువాలు సహా వంట సామగ్రి ని బుధవారం బ్యాంకు ఆర్ఏహెచ్ సందీప్ పట్నాయక్, డీజీఎం మురళీధర్‌లతో కలిసి కార్పొరేటర్ అందించారు. స్వచ్ఛంద, ప్రైవేటు సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో వసతులు కల్పిస్తూ పేద విద్యార్థుల చదువుకు ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు వాహనాల వేలం

బాలానగర్, జనవరి 22: బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 40 వాహనాలను (బైకులు, కార్లు) ఈ నెల 23న ఉదయం 11 గంటలకు బాలానగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణు కుమార్ తెలిపారు. ఆసక్తిగలవారు రూ.2 వేల డీడీతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొచ్చి వేలంలో పాల్గొనాలని సూచించారు. సమాచారం కోసం ఫోన్: 87126 58739, 94924 60840, 99666 36967లలో సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి


విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న హెచ్‌ఎం కోటేశ్వరరావు, దాతలు

బన్సీలాల్‌పేట్, జనవరి 22: విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దని, పట్టుదల, ఏకాగ్రతతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని జీహెచ్‌ఎంసీ డిజైన్స్ విభాగం ఇంజనీర్లు రుత్వింద్‌రాయ్, మహమ్మద్ ఆజం అలీ అన్నారు. ముఖ్యంగా సెల్‌ఫోన్, టీవీ, సినిమాలకు దూరంగా ఉండాలని గుర్తుచేశారు. న్యూబోయిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు డిజైన్స్ విభాగం ఈఈ కె.వరలక్ష్మి, సామాజిక సేవా దృక్పథంతో సమకూర్చిన గణితం, జీవశాస్త్రం, భౌతికశాస్త్రం, సాంఘీకశాస్త్రం, లాస్ట్ మినిట్ రీజనింగ్ పుస్తకాలను అందజేశారు. త్వరలో జరుగబోయే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని సూచించారు. అత్యధిక మార్కులతో మెరిట్ సాధించే దిశగా ఏకాగ్రత చదువుకోవాలని కోరారు. చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని, ప్రభుత్వ ఉద్యోగాలు పొందామని తెలిపారు. గురువులను గౌరవించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తెచ్చేలా ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు టి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిఏడాది విద్యార్థులకు తమవంతు చేయూతనందిస్తున్న దాత వరలక్ష్మికి విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి



యూజీసీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చిక్కడపల్లి, జనవరి 22: విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల పేరుతో యూజీసీ రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వ విద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళతాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు అన్నారు. విశ్వ విద్యాలయాలను విధ్వంసం చేసే యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద యూజీసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాల హక్కులను హరించడానికే కేంద్ర ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకొచ్చిందని ఆరోపించారు. యూజీసీ గైడ్‌లైన్స్‌పై ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూన్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్, శ్రీకాంత్‌వర్మ, శంకర్, కిరణ్, అశోక్‌రెడ్డి, ప్రశాంత్, శంకర్, శ్రీకాంత్, పూజ, లెనిన్ గువేరా, శ్రీమాన్, రజినీకాంత్, భగత్, మదన్ పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా

హయత్‌నగర్, జనవరి 22: ఈ నెల 23న హయత్‌నగర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమర్థనం ట్రస్టు ఫర్ ది డిసేబుల్డ్ నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ దివ్యాంగుల కోసం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగులు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఏదైనా ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసినవారు అర్హులుగా పేర్కొన్నారు. అర్హులైన వారికి ఐటీ, బీపీవో, డేటా ఎంట్రీ, ఈ–కామర్స్, రిటైల్, హాస్పిటాలిటీ, ఆటోమోటీవ్ వాటిల్లో ఉద్యోగవకాశాలు లభిస్తాయని తెలిపారు. అర్హులైన వారు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు హాజరు కావచ్చని తెలిపారు. పూర్తి వివరాల కోసం రమణ 6364863213, 6364863218 లో సంప్రదించాలన్నారు.

## మాంసం దుకాణాలపై అధికారుల దాడులు

సైదాబాద్, జనవరి 22 : జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం వెటర్నరీ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ చట్టం 1955 ప్రకారం ట్రేడ్ లైసెన్స్‌లు లేని పలు షాపుల యజమానులకు ప్రాసిక్యూట్ చేసి రూ.1,500 జరిమానాలను విధించారు. అదే విధంగా ఐదు కేజీల స్టాంప్‌లేని మాంసం, నల్ల కవర్లను జప్తు చేసినట్లు వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 31వ తేదీ నాటికి అన్ని చికెన్, మాంసం దుకాణాలు జీహెచ్‌ఎంసీ ట్రేడ్ లైసెన్స్‌లను పునరుద్ధరించుకోవాలని, లేకపోతే జరిమానా విధిస్తామని ఆయన పేర్కొన్నారు.

## యువకుడిపై దాడి

సైదాబాద్, జనవరి 22: ఓ యువకుడిపై దాడిచేసి 1,500నగదు, సెల్‌ఫోన్ లాక్కున్న ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నరేష్ అనే యువకుడిపై మహ్మద్ ఓవైసీద్దున్ (27), వెంకట పవన్ సాయి శ్రీనిధి (24), మహ్మద్ రాజీ హైదర్(27) దాడికి పాల్పడగా, బుధవారం వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. మహేశ్, రోహిత్, రియాన్ ముగ్గురు యువకులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని, త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. నరేష్ ఫిర్యాదు మేరకు నిందితులను గుర్తించామని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## మహిళ అదృశ్యం

హయత్‌నగర్, జనవరి 22 : ఇంటి నుంచి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తొర్రూరులో మమతా చౌదరి(32), భర్త మదన్ చౌదరి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మమతా చౌదరి ఇంటి వద్దనే ఉంటుంది. భర్త మదన్ చౌదరి బెంగుళూరులో వివాహానికి హాజరయ్యేందుకు వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మమతా చౌదరి ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

Know to All General Public hereby informed that KANCHANA PAAL\LLY MURALIDHAR RAJU S/o.Late K.VITTAL RAJU, R/o.H.No. 1-6-174/19 and 30, Bapujinagar, Musheerabad, Hyderabad, Taelangana State was entered into Agreement of Sale with **SMT. P.SUNITHA alias PALVAI SAVITHRI W/o. SRI P.ASHOK KUMAR (D/o. PENTAIAH**, R/o. H. No.6-4-422/4,Bholakpur, Krishnanagar Colony, Musheerabad, Secunderabad-500003, Hyd (Adahar No: 2020 0653 2809, to purchase the house bearing municipal no:1-6-174/29, admeasuring 90.72 sq yds or 75.84 sq mts situated at Zamisthanpur, Hyderabad and bounded by: North:Neighbours property, South: Neighbours property. East: Neighbours property, West: 10” wide road and Further my client has also paid substantial amount/s towards advance/part sale consideration to the above named person/s.

If any person/s/institution/s/bank/s and etc., having any right/s, title, claim/s, charge/s and interest etc., whatsoever in and against the above referred property thereof / transactions, he/she/they shall contact the undersigned with documentary proof in support of their claim within (10 ) days from the date of this publication, if no claims are received from any person/s/party/ies / institution/s and etc., in such case my client shall proceed further to pay the balance sale consideration and also to get execute the Sale Deed/s in his favour or in favour of his nominee/s by treating that there are no claims whatsoever from any third party/ies/person/s/institution/s pertaining to the above referred property.

Hence this Public Notice.

**Sd/- ASHOK KUMAR, ADVOCATE,**
HYDERABAD,TG.
CELL No:.9848343217